# వరంగల్ వాయిస్
*Evening Daily*

సంపుటి : 04 | సంచిక : 356
పేజీలు : 06 | వెల: రూ.5/-

బుధవారం
నవంబర్ 19, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





3లో..

## యువత రాజకీయాల్లో రాణించాలి ప్రజా ప్రతినిధులుగా ఎదగాలి

- స్థానిక సమస్యలపై పోరాడాలి
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



# వణికిస్తున్న.. చలి

- మరో మూడు రోజులు ఇదే పరిస్థితి
- తీవ్ర గాలులతో ఇబ్బందులు
- రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ఠ స్థాయికి పడిపోయిన ఉష్ణోగ్రతలు
- గత ఏడాదితో పోలిస్తే అత్యల్పంగా నమోదు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ





రాష్ట్రంలో చలిగాలుల తీవ్రత పెరుగుతోంది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రం భీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిచ్చింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ఏజెన్సీ ప్రాంతంలో చలి ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

-వరంగల్ వాయిస్ ప్రతినిధి




8లో..

## కగార్ ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలి

- సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి
- మావోయిస్టులు కూడా పంథా మార్చుకోవాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



8లో..

## ఆర్థిక సంక్షోభం ఉన్నా.. అమలవుతున్న సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- పార్టీలకు అతీతంగా చెక్కులను పంపిణీ




2లో..

## ఆమె జీవితం దేశానికి అంకితం

- ఇందిరా గాంధిని కీర్తించిన నేతలు
- ఘనంగా 108వ జయంతి వేడుకలు




8లో..

## ఎన్పీడీసీఎల్‌కు లార్జ్ డిస్కమ్ అవార్డు

హర్షం వ్యక్తం చేసిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



# ఆమె జీవితం దేశానికి అంకితం

- ఇందిరా గాంధిని కీర్తించిన నేతలు
- ఘనంగా 108వ జయంతి వేడుకలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ/వరంగల్ :** దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకురాలు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ అని పలువురు నేతలు కొనియాడారు. పేదల సంక్షేమం, జాతీయ సమైక్యత, దృఢమైన నాయకత్వం ఆమె పాలనకు ప్రతీకలన్నారు. దేశ అభివృద్ధి, మహిళా సాధికారత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆమె చూపిన తెగువ, కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా బుధవారం హనుమకొండలోని డీసీసీ భవన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉర్సు బొడ్రాయిలో..

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సీరియల్ నెంబర్ 25 ఉర్సు బొడ్రాయి రజక వాడలోని అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దాసి రాందేవ్ ఆధ్వర్యంలో పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాసి రాందేవ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశం కోసం ఎనలేని త్యాగం చేశారని కొనియాడారు. ఆమె ముందు చూపు నేతి తరాణికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో అంకం మల్లికాంబ, అంగన్వాడీ టీచర్ శ్రీలత, ఆయా రజిత, తదితరులు పాల్గొన్నారు.



## గోవింద రాజుల గుట్ట ప్రాంతంలో..

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని గిర్మాజీపేట గోవింద రాజుల గుట్ట ప్రాంతంలో స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు భాషాపాక సదానందం, కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, 27 డివిజన్ కాంగ్రెస్ నాయకులు పోలెపాక విశాల్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మీసాల ప్రకాష్ మాట్లాడుతూ హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరా గాంధీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆమెదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్, సందెల లాజర్, యువజన కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి ఎర్రం కమల్, ఎండి తైమూర్, 27 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడ శారద, కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీధర్, గుల్లపల్లి రామకృష్ణ, గూడ నవీన్, పోలేపాక యాకూబ్, ఎర్రం మణిదీప్, దొడు నాగరాజు, మంద కిరణ్, పోలేపాక సన్నీ, బొబ్బిలి అక్షయ్, కంచర్ల వేణు, లడ్డు, సాగర్, రవి, మార్క్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వాకర్స్‌కు టీషర్టుల పంపిణీ

**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** మండల కేంద్రంలోని వాకార్స్ కి ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కొట్టి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేకంగా ముద్రించిన టీషర్టులను ఎస్సై చల్లా రాజు చేతుల మీదుగా అందజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ.. నిత్యం నడక ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువత తమ రోజువారీ జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతిరోజు కొంతసేపు వాకింగ్ చేస్తే శరీరం చురుకుగా, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇదే సులభమైన మార్గమన్నారు. అనంతరం మామిడిశెట్టి కోటి మాట్లాడుతూ.. నేటి జీవనశైలిలో వ్యాయామం చేసే అలవాటు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు కనీసం అరగంట పాటు వాకింగ్ చేయాలన్నారు. వాకర్స్ గ్రూప్‌కు చెందిన సభ్యులు అందించిన ప్రోత్సాహానికి సంతోషం వ్యక్తం చేస్తూ, టీషర్టుల పంపిణీ తమపై ఉన్న నమ్మకానికి గుర్తిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ టీమ్ బానోత్ యోగి, అజ్మీర రమేష్, మంద రమేష్, వడ్డేపల్లి నగేష్, రెడ్డి శ్రీధర్, ఆకుల సుమన్, పల్నాటి కోటి, మామిడిశెట్టి ధర్మతేజ, పసునూటి నవీన్ లు పాల్గొన్నారు.



# బీజేపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు బండి సుజాత భర్త బండి నగేష్ ఇటీవల కాలుకి శాస్త్ర చికిత్స చేయించుకోగా, ఈ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం వాక్ ఫౌండేషన్ ద్వారా రూ.12 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ తెలిపారు. డాక్టర్ వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వాక్ సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాలుగా సుమారు 600 పై చిలుక పేద కుటుంబాలకు సహాయం అందించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలు, పేద పిల్లలు చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ, అనారోగ్యంతో ఉన్న పేదవారికి చికిత్స కొరకు ఆర్థిక సహాయం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.



# 21 న తెలంగాణ ముదిరాజ్ మహాసభ

**పోస్టర్ ఆవిష్కరించిన ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 21 న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిర్వహించనున్నట్లు గ్రేటర్ వరంగల్ నగర ప్రధానకార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మచిలీబజార్ ముదిరాజ్ బంధువులతో కలసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ హాజరుకానున్నట్లు ప్రకటించారు. మచిలీబజార్ ముదిరాజ్ పెద్ద మనుషులు పులి సందీప్, చిల్లా రవీందర్, విప్ప చుక్కయ్య, కొరబోయిన రవి, పులి మధు, బయ్యా శోభన్, పులి రవీందర్, పంది సాంబయ్య, కొండా అశోక్, భరత్, శ్రీకాంత్, శ్రీనివాస్, హరికృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆయుర్వేదానికి అధిపతి అయిన భగవాన్ ధన్వంతరి పుట్టినరోజు సందర్భంగా ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచానికి ఆరోగ్య నియమాలను, వైద్యాన్ని పరిచయం చేసింది ఆయనే అని కొనియాడారు. మంగళవారం రాత్రి హనుమకొండ లష్కర్ బజార్ లోని డైమండ్ ఫంక్షన్ హాల్ లో ధన్వంతరి జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ హరి రమాదేవి, డాక్టర్ పాములపర్తి రామారావు, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, డాక్టర్ మోహన్ రావు, ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు, ప్రభుత్వఆయుర్వేదిక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరికిషన్ తదితరులు పాల్గొని ఆయుర్వేద వైద్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ సత్యం, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ అరుణ్, డాక్టర్ సురేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ బి.మోహన్ రావు, డాక్టర్ సంపత్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ పార్థు, డాక్టర్ రాములు, డాక్టర్ హరికృష్ణ, నేషనల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గుండా రవీందర్, సీనియర్ వైద్యులు, విద్యార్థులు, ప్రాక్టీషనర్స్, టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

3
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, నవంబర్ 19, 2025

# వడుప్స వాఖ్యలను ఖండిస్తున్నాం

- **వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమాజంలో విద్యార్థి సంఘాల పాత్రను, విద్యార్థి ఉద్యమాల పోరాటాలను అగౌరవపరుస్తూ వడుప్స చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రకటించింది. విద్యార్థి సంక్షేమం, హక్కుల కోసం విద్యార్థి సంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించాయని గుర్తు చేశారు. ఇలాంటి పోరాటాలకు సహకరించాల్సిందిగా అందరికీ కోరుతాం అన్నారు. విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తు సమాజంలో మార్పు కోసం పనిచేస్తూ ఉన్న విద్యార్థి నాయకుల పై ఒక్కొక్కరిపై పదుల సంఖ్యలో ఉద్యమ కేసులు నమోదయ్యాయి అయినప్పటికీ సమాజ మార్పు కోసం పనిచేస్తున్న స్థితి ఈ రాష్ట్రంలో ఉంది. ఇవాళ కేవలం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వాళ్ళు చేసే దోపిడీని విద్యా వ్యాపారాన్ని విద్యాసంఘాలు ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో విద్యార్థి సంఘాలపై బురద జల్లుతూ కించపరుస్తూ విద్యార్థి సంఘాలకు ఉండే ప్రాముఖ్యతను దెబ్బతీయాలని చూస్తున్నారని మండిపడ్డారు. మీరు ఎంత విద్యార్థి ఉద్యమాల్ని వాటి ప్రాముఖ్యతను తగ్గిస్తూ బురద జల్లాలని ప్రయత్నిస్తే విద్యార్థుల ఉద్యమాలు తారాజువ్వలా పైకి ఎగసిపడతాయన్నారు. ఇప్పటికైనా మీ బురదజల్లే మాటలు, తేనె పూసిన కత్తితో గొంతు కోసే మాటలు ఆపండి అంటూ హితవు పలికారు. విద్యార్థి సంఘాలు ఎప్పుడూ విద్యార్థుల సంక్షేమం కోసం, హక్కుల కోసం పనిచేస్తాయన్నారు. గతాన్ని, వర్తమానాన్ని కలుపుకొని ఉద్యమాలను నిర్వహిస్తాయన్నారు. విద్యార్థి సంఘాలుగా మా భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి (పీడీఎస్ యూ), గడ్డం నాగార్జున (ఏఐఎఫ్ డీఎస్), హకీమ్ నవీద్ (ఏఐఎస్ బి), భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), బి.నరసింహారావు (పీడీఎస్ యూ), మంద శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.





# పేదల పెన్నిది ఇందిరమ్మ

- **పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**
- **ఘనంగా జయంతి వేడుకలు**

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని వారి సేవలను కొనియాడారు. దేశంలోని పేదలకు భూములను పంచి, నిరుపేదలకు ఇండ్లు కట్టించిన ఘనత ఇందిరా గాంధీది అని అన్నారు. వారి పాలనను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం కోసం అన్ని వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నారని, ప్రతి మహిళ ఆర్థికంగా, శక్తివంతంగా తీర్చిదిద్దడం కోసం అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, చిన్నాల గోనాథ్, బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్ , బొచ్చు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### శాయంపేటలో..

వరంగల్ వాయిస్, శాయంపేట : దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ దేశం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శాయంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రజల సౌకర్యార్థం బ్యాంకులను జాతీయకరణం చేసి జాతికి అంకితం చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి భూమిలేని వారికి భూమి పంచి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ప్రజా పాలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైనాల కుమారస్వామి, చిందం రవి, నిమ్మల రమేష్, బాసని మార్కండేయ, బాసని రవి, మారపల్లి కట్టయ్య, పలుపదాసు వెంకటరమణ, ఎండి రఫీ, వీరన్న పాల్గొన్నారు.



# యువత రాజకీయాల్లో రాణించాలి, ప్రజా ప్రతినిధులుగా ఎదగాలి

- **స్థానిక సమస్యలపై పోరాడాలి**
- **బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన మన దేశంలో యువత రాజకీయాల్లో రాణించడం చాలా ముఖ్యమని, వారు దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలరని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. బుధవారం హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంట్ బీజేవైఎం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, మాజీ ఎమ్మెల్యే మార్తనేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువత తమ అభిప్రాయాలను ఏర్పరచుకోవడం, విద్యార్థుల సమస్యలపై, నిరుద్యోగులకు బాసటగా, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండటం, మరియు చురుగ్గా రాజకీయ ప్రక్రియల్లో పాల్గొనడం ద్వారా ఇది సాధించవచ్చని అన్నారు.కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని, ఆ హామీలను ప్రాక్టికల్‌గా అమలు చేసే పరిస్థితి లేదని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఆదాయ వనరులు పెంచుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఖరితో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని, ఎన్నికలప్పుడే కష్టపడితే రాజకీయాల్లో రాణించలేమని చెప్పారు. ప్రజాప్రతినిధులకు హాలీడేస్ ఉండవని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పిట్టల భరత్ మరియు బీజేవైఎం రాష్ట్ర, జిల్లా పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి




- **ఈనెల 26న జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, ధర్నాలు**
- **సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26వ తేదీన జిల్లా కలెక్టరేట్, మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శన ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం రాంనగర్ లోని సిఐటియు కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర చట్టం సి 2050 ప్రకారం కొనుగోలు గ్యారెంటీ చేయాలని అన్నారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలన్నారు. రైతులకు వడ్డీ లేని రుణ పథకాన్ని అమలు చేయడానికి ఆర్బిఐ మిగులను నాబార్డుకు బదిలీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఈ నెల 26వ తేదీన జిల్లా కలెక్టరేట్ మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శన ధర్నాలలో కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య బి కే ఎం యు జిల్లా నాయకులు వెంకట్రాజం, సిఐటియు నాయకులు బొట్ల చక్రపాణి, పుల్ల అశోక్, ఎన్ రజిత, కారు ఉపేందర్, రాఘవులు లు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కేంద్రం బడ్జెట్ లో రూ.10 వేల కోట్లు, రాష్ట్రం రూ.2వేల కోట్లు కేటాయించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మాణం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని చేనేత కార్మికుల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ మేరకు చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.10 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేత సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివక్షను నిరసిస్తూ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సోమాజిగూడలో బుధవారం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బాసబత్తిని రాజేశం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు టి.కోదండరాం, బీసీ ఇంటిలెక్చ్యువల్ ఫోరమ్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు, మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపాక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, చేనేత నిపుణులు డీ.నర్సింహా రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్, చేనేత సంఘం అధ్యక్షులు పాశికంటి లక్ష్మినర్సయ్య, పోచంపల్లి సహకార సంఘం అధ్యక్షులు భారత వాసుదేవ్, కర్నాటి ధనుంజయ, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి చోల్ రాజేశ్వర్, కోశాధికారి గవ్వల శంకర్, కోఆర్డినేటర్ గడ్డం వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్నాటి మనోహర్, కోర్ కమిటీ సభ్యులు భోగా లక్ష్మయ్య, చెరుకు స్వామి, అడిగి మల్లికార్జున్, వడ్డేపల్లి పరమేష్, తాడిచెట్టి జయచంద్ర మోహన్, బుడిగే రాజా రవిచంద్ర, ప్రసాద్, కూరపాటి యాదగిరి, సకినాల మల్లేశం, వీరబత్తిని అంబదాస్, తుమ్మ హరి కిషన్, బట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.



# రామలింగేశ్వర స్వామికి మహా అన్నపూజ

**వరంగల్ వాయిస్, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయులనాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో కొలువు దీరిన రామలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అభిషేకం అనంతరం స్వామివారికి మహా అన్నపూజ కార్యక్రమం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్, బటిక స్వామి, మాదాసు మొగిలి, మాదాసు అర్జున్, బూర రాజగోపాల్, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి, మోటాపోతుల రాజన్న, గోరంట్ల రాజన్న, గుప్తా, భక్తులు పసునుటి శంకర్, కటుకూరి అన్వేష్, అయ్యప్ప మాలధారణ స్వాములు తదితర భక్తులు పాల్గొన్నారు.



# చింతగట్టు శ్మశాన వాటికకు శంకుస్థాపన

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని చింతగట్టు గ్రామ శ్మశాన వాటికలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు కోసం రూ.18 లక్షల నిధులతో బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హసనపర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, రామంచ దయాకర్, బత్తల స్వాతి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు సన్మానం

- ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలల్లో భాగంగా బుధవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాస్థాయి వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వయోవృద్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వయసులో ఎవరు అసహానానికి గురి కావద్దని కుటుంబంలో, సమాజంలో ఉత్సాహంగా వారి సేవలను అందించాలని కోరడం జరిగింది. అలాగే ఆరోగ్యవంతమైన మరియు విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడం కోసం ఈ తరం పిల్లలకి వయోవృద్ధుల అనుభవాలని అందించాలని, జిల్లాలో పైలట్ గా చేస్తున్న స్ఫూర్తి కార్యక్రమం గురించి వివరిస్తూ ఆసక్తి కలిగిన వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి జీవిత పాఠాలను పిల్లలకి అందివ్వాలని కోరారు.
ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు ఎక్కువగా ఉండడంతో వయోవృద్ధుల కొరకు ప్రత్యేకంగా ఒకరోజు ప్రజావాణి నిర్వహిస్తున్నామని, అట్టి రోజును వయోవృద్ధులు వినియోగించుకోవాలని సూచించారు.
జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి బి రాజమణి మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహించామని, ఆ కార్యక్రమాలలో వయోవృద్ధులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు అందించే సేవలను వివరించడం జరిగింది. అలాగే వయోవృద్ధులు ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని ఉత్సాహంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.
డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అడ్వకేట్ సురేష్, తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం గురించి వారికి వివరించి వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఎవరైనా వయోవృద్ధులు డబ్బులు లేక ఇబ్బందులకు గురైతే వారి తరపున ఉచితంగా కేసు వాదిస్తామని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు వారి ఆస్తులను పిల్లలకు గిఫ్ట్ డీడ్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని సూచించడం జరిగింది. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 కి సంప్రదించాలని కోరడం జరిగింది. తదనంతరం వయవృద్ధులతో ప్రతిజ్ఞ చేపించి, జిల్లాలో మంచి సేవలందించిన వృద్ధులకు జిల్లా కలెక్టర్ గారు మరియు అడిషనల్ కలెక్టర్ గారు సన్మానించి వారికి జ్ఞాపిక అందజేయడం జరిగింది. అలాగే వారోత్సవాలలో భాగంగా క్రీడల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. అలాగే జిల్లా కలెక్టర్ గారు వయోవృద్ధుల సమస్యల పట్ల ప్రత్యేక ద్రుష్టి సారించి వాటి పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారని జిల్లా సంక్షేమ శాఖ అధికారినితో, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ గారిని సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సరితా సిస్టర్, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యుడు మల్లారెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు, జిల్లాలోని పలు వయోవృద్ధుల అసోసియేషన్ ప్రతినిధులు మరియు వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మహారాణి నయన అడుగు పెట్టింది

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడిరచింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.



# 'అఖండ 2: తాండవం'

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా నిన్న వైజాగ్‌లో చిత్రంలోని "జాజికాయ జాజికాయ" అనే పాటను విడుదల చేశారు. ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తుండగా, రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. "నాది, బోయపాటిది సినిమా వస్తుందంటేనే ఇంట గెలిచినట్లు. ఇప్పుడు 'అఖండ 2'తో రచ్చ గెలవడానికి సిద్ధమవుతున్నాం. ఇప్పటికే 'అఖండ తాండవం' పాటతో హిందీ ప్రేక్షకులకు మా తొలి దెబ్బ రుచి చూపించాం. ఇప్పుడు విడుదల చేసిన 'జాజికాయ' పాట ఐటెం సాంగ్ కాదు, కుటుంబ పండగలో వచ్చే గీతం," అని స్పష్టం చేశారు. "సనాతన హిందూ ధర్మం మన జాతి మూలం. ఆ ధర్మం చెప్పే శక్తిని, పరాక్రమాన్ని, గౌరవాన్ని ఈ సినిమాలో చూస్తారు," అని బాలకృష్ణ ఉద్ఘాటించారు.

దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో ఉన్న ఏకైక మాస్ పాట 'జాజికాయ'. ఇది పుట్టినరోజు వేడుక నేపథ్యంలో వస్తుంది. ఈ పాటలో బాలకృష్ణను మరో కోణంలో చూస్తారు," అని తెలిపారు. కథానాయిక సంయుక్తా మేనన్ మాట్లాడుతూ.. బాలయ్య–బోయపాటి కలయిక అనగానే మరో ఆలోచన లేకుండా సినిమా ఒప్పుకున్నానని, తన పాత్రలో కొన్ని సస్పెన్స్ అంశాలు ఉంటాయని అన్నారు. ఈ చిత్రంలో ఆది పినిశెట్టి, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.

# ధనుష్ మేనేజర్‌పై కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు



తమిళ టీవీ నటి మాన్య ఆనంద్ ఇటీవల 'సినివులగం' (Cineulagam)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. నటుడు ధనుష్ మేనేజర్ శ్రేయస్ తనను కాస్టింగ్ కౌచ్ ద్వారా వేధించడానికి ప్రయత్నించాడని ఆరోపించింది. శ్రేయస్ ఒక కొత్త సినిమా వివరాలతో తనను సంప్రదించి, అనుచితమైన ప్రతిపాదన చేశాడని ఆమె పేర్కొంది. శ్రేయస్ తనతో "కొంత కమిట్‌మెంట్ (సర్దుబాటు) ఉంటుంది" అని చెప్పాడని మాన్య గుర్తు చేసుకుంది. అంటే వృత్తిపరమైన పరిధులను దాటి ఏదైనా ఆశించాడని ఆమె అర్థం చేసుకుంది. దానికి ఆమె స్పందిస్తూ.. "ఏమిటి కమిట్‌మెంట్? నేను ఎందుకు కమిట్‌మెంట్ ఇవ్వాలి?" అని ప్రశ్నించినట్లు చెప్పింది. అటువంటి వాటికి తాను కట్టుబడనని ఆమె స్పష్టంగా తిరస్కరించింది.

## ధనుష్ పేరు చెప్పి..

తాను తిరస్కరించిన తర్వాత కూడా శ్రేయస్ తనను సంప్రదించాడని మాన్య చెప్పింది. "ధనుష్ సార్ కోసం అయితే కూడా మీరు ఒప్పుకోరా?" అని అడిగాడని ఆమె ఆరోపించింది. తాను స్పష్టంగా తిరస్కరించినప్పటికీ శ్రేయస్ అనేకసార్లు తనను సంప్రదించడానికి ప్రయత్నించాడని మాన్య తెలిపింది. అతను ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ లొకేషన్ వివరాలను, ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్‌ను కూడా తనకు పంపాడని ఆమె పేర్కొంది. అయితే తాను స్క్రిప్ట్‌ను చదవలేదని, ఆ సినిమాలో నటించే ఉద్దేశం తనకు లేదని మాన్య స్పష్టం చేసింది. అదే ప్రాజెక్ట్ కోసం మరొక మేనేజర్ కూడా తనను ఇదే విధమైన అనుచిత అభ్యర్థనతో సంప్రదించినట్లు మాన్య వెల్లడించింది. ఇది పరిశ్రమలో నెలకొన్న ఇబ్బందికరమైన ధోరణిని సూచిస్తుందని ఆమె అభిప్రాయపడింది. "మేము కళాకారులం. మేము ఇంకో పని చేస్తున్నాం. మీరు మా నుంచి పని తీసుకోండి. కానీ ప్రతిఫలంగా ఇంకేదో ఆశించవద్దు. మేము మీ డిమాండ్‌లకు కట్టుబడితే అప్పుడు మాకు ఇంకో పేరు వస్తుంది. అందరూ దీనిని గుర్తించి పరిష్కరిస్తే మంచిదని నేను భావిస్తున్నాను" అని ఆమె నొక్కి చెప్పింది.





# 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రీట్ కన్ఫర్మ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్స్ గా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్" కోసం అందరికీ తెలిసిందే. మంచి హైప్ సెట్ చేసుకున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఈ డిసెంబర్ లో ఉంటుంది అని ఆల్రెడీ మేము చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్ కి దర్శకుడు ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేసేసారు. ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి ఫుల్ జోష్ ఇచ్చే అప్డేట్ రాబోతుంది అని కన్ఫర్మ్ చేశారు. సో అది సాంగ్ కోసమే అని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు.



# కగార్ ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలి

- సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి
- మావోయిస్టులు కూడా పంథా మార్చుకోవాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న మావోయిస్టుల ఎన్ కౌంటర్ లన్నింటిపైనా న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ తో కలిసి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. కగార్ ఎన్ కౌంటర్లపై అనేక అనుమానాలు ఉన్నాయని, మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను స్వయంగా సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టులను కోర్టుకు సరెండర్ చేయకుండా టెర్రరిస్టుల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం బావించడం సరికాదన్నారు. అలాగే మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలని, తమ పంథాను మార్చుకోవాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదని ఇప్పటికే కొందరు బయటికి వచ్చారని, మిగిలిన వారు కూడా తమ పంథాను మార్చుకొని కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం నరహంతక పాలన సాగిస్తున్నదని, కేవలం కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నదని ఆరోపించారు. ఇటీవల ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీకి చెందిన రూ.33వేల కోట్లను ఆదానీ గ్రూపులో పెట్టుబడి పెట్టడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రజలు సంక్షేమాన్ని విస్మరించి పాలన చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బల పడాలని అన్నారు. అందుకోసం కమ్యూనిస్టులతో మావోయిస్టులు కూడా కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష పార్టీలను ముఖ్యమంత్రి డిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇందుకు బాధ్యత వహించాలని, కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ 26 నాటికి సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ బస్సు జాతాలను నిర్వహిస్తున్నదని చెప్పారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వందేళ్ల సభకు వేలాదిగా తరలి రావాలని ప్రజలను కోరారు. గడిచిన వందేళ్ల కాలంలో సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని, దున్నువాడికి భూమి కావాలని, కార్మిక, రైతాంగ, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిందని చెప్పారు. మారిన కాలంలో బూర్జువా పార్టీలు నోట్లతో ఓట్లు కొనుగోలు చేస్తూ గద్దె నెక్కుతున్నాయని, ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా సీపీఐ చట్ట సభలలో, బయటా తన గొంతు వినిపిస్తూ పేదల పక్షాన నిలిచిందని అన్నారు. రానున్న రోజులలో ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై ఈ బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా నిలబడాలని, అందుకు ప్రజలంతా కమ్యూనిస్టులతో కలిసి నడువాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్,ఎస్.అశోక్ స్టాలిన్,మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, ఎదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, మాలోతు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్ కు లార్జ్ డిస్కమ్ అవార్డు

□ హర్షం వ్యక్తం చేసిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్) కు ప్రతిష్టాత్మక 'ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్–లార్జ్ డిస్కమ్' అవార్డ్ లభించినట్లు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో ఈ నెల 12న నిర్వహించిన 19వ ఇండియా ఎనర్జీ సమ్మిట్, 13వ ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ అవార్డ్స్ ఫర్ డిస్కమ్స్ కార్యక్రమంలో ఈ అవార్డును సంస్థ డైరెక్టర్ (హెచ్ఆర్డీ) సి.ప్రభాకర్ స్వీకరించారు. బుధవారం నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్లంతా కలిసి ఈ అవార్డును సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం, నెట్‌వర్క్ సామర్థ్యాన్ని విస్తరించడం, వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో తీసుకున్న వినూత్న చర్యలకు ఈ అవార్డు దక్కిందన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సేవల ప్రమాణాలను మరింత మెరుగుపరచి వినియోగదారులకు అందించే సేవలకు అవార్డ్ లభించిందని వివరించారు. సంస్థలోని ప్రతి ఒక్క ఉద్యోగి కృషికి ఈ అవార్డు ప్రతిఫలమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.మోహన్ రావు, వి.తిరుపతి రెడ్డి, సి.ప్రభాకర్, సీఈలు టి.సదర్ లాల్, కె.తిరుమల్ రావు, రవీంద్రనాథ్, ఆర్.చరణ్ దాస్, కె.రాజు చౌహన్, అశోక్, వెంకట రమణ, జాయింట్ సెక్రటరీ కె.రమేష్, కంపెనీ సెక్రటరీ కె.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షోభం ఉన్నా.. అమలవుతున్న సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- పార్టీలకు అతీతంగా చెక్కులను పంపిణీ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గతపాలకుల హయాంలో జరిగిన ఆర్థిక సంక్షోభంతో ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేయడం లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నగర మేయర్ తో కలిసి 11, 29 డివిజన్ వరంగల్ మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ.42,59,096 ల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 11 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. గతంలో పర్సంటేజీలకు కాకుండా పారదర్శకంగా ప్రజా ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలు ముగ్గురు ఎంపిక

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ విజ్ఞాన్–2025 పురస్కారాలకు మొత్తం 24 మంది శాత్రవేత్తలను ఎంపిక చేయగా అందులో ఇండియా అలియాన్స్ నుంచి కె.తంగరాజ్ విజ్ఞాన్ శ్రీ బయోలాజికల్ సైన్స్ విభాగం, ఎ.డెబార్కా సంగుప్త, దీప అగశే విజ్ఞాన్ యువ విభాగంలో ఎంపికయ్యారు. సైన్స్, టెక్నాలజీ ఆవిష్కరణ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న శాస్త్రవేత్తలకు ఇండియా అలియాన్స్ అండగా నిలుస్తోంది. గత 15 సంవత్సరాలుగా సైన్స్, టెక్నాలజీ విభాగంలో పరిశోధనలలో యువ శాస్త్రవేత్తలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఇండియా ఆలియన్స్ ఫైనాన్స్ మేనేజర్ బొల్లం నటరాజ్ కృషి వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఆయన యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తూ సత్ఫలితాలు సాధించడంలో సహాయకారిగా ఉంటున్నారు.విజ్ఞాన్ 2025 పురస్కారాలకు ఎంపికైన యువ శాస్త్రవేత్తలకు బొల్లం నటరాజ్ తోపాటు రవికుమార్ బాధే, పి.చందన, కువెల్లి నర్సింగరావు, మెతుకు సాయికిరణ్ తదితరులు అభినందనలు తెలిపారు.



# ఘనంగా కార్తీక మాస వన భోజనాలు

కార్తీక మాసపు వనభోజనంలో భాగంగా బుధవారం 40వ డివిజన్ లోని మంకీ ఫుడ్ కోర్ట్ లో అతి వైభవంగా పూజలు నిర్వహించారు. బుధవారం ఆదర్శ మహిళా సంఘం వారు మంకీ ఫుడ్ కోర్ట్ లో ఉన్న ఉసిరి చెట్ల వద్ద దీపాలు వెలిగించి నైవేద్యం సమర్పించి టెంకాయలు కొట్టారు. స్వామివారిని తలుచుకుంటూ పాటలు పాడారు. భజనలు చేశారు. కార్తీక మాసం రోజులలో వృక్షాల కింద భోజనం చేయడం ద్వారా అట్టివారికి పరమేశ్వరుడు వారి జీవితంలో వెలుగు నింపుతాడని, కోరుకున్న కోరికలు నెరవేరుతాయని బ్రాహ్మణులు తెలిపారు. బ్రాహ్మణుల సూచనల మేరకు అనేకమంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి వనభోజన కార్యక్రమంలో 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, మహాత్మ జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, అనూహ జి.సుధాకర్, ఉపాధ్యాయులు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు. ఉర్సు గుట్ట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న 800 మంది విద్యార్థినులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. **- వరంగల్ వాయిస్, కరీమాబాద్**

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com